


మహనీయులకు నివాళులు అర్పిస్తున్న కలెక్టర్


పోలీసుల గౌరవ వందనం స్వీకరిస్తున్న విప్ లక్ష్మణ్ కుమార్


జెండావందనం చేస్తున్న ప్రభుత్వ విప్ లక్ష్మణ్ కుమార్


జగిత్యాలలో జెండా వందనం చేస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్‌కుమార్


స్టాళ్లను పరిశీలిస్తున్న విప్ అడ్లూరి



కోరుట్ల మున్సిపల్‌లో జెండా వందనం చేస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్, జువ్వాడి నర్సింగరావు



ప్రగతి వైపు పయనిస్తూ..

- రాష్ట్రానికే ఆదర్శంగా జగిత్యాల జిల్లా
- ప్రభుత్వ విప్, ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్

జగిత్యాల, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి):ప్రగతి వైపు పయనిస్తూ..సంక్షేమ అమలులో ఉన్నతంగా నిలుస్తూ రాష్ట్రానికే ఆదర్శంగా జగిత్యాల జిల్లా ఉందని ప్రభుత్వ విప్, ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ అన్నారు. గురువారం పట్టణంలోని పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో 78వ స్వాతంత్ర్య వేడుకలను ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ముఖ్య అతిథిగా విచ్చేసి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అంతకు ముందు విప్ పోలీసుల గౌరవ వందనాన్ని స్వీకరించారు. ఉత్తమ సేవలు అందించిన పలువురు ఉద్యోగులకు ప్రశంసా పత్రాలను అందించారు. వివిధ శాఖల ద్వారా అమలువుతున్న కార్యక్రమాలు, సాధించిన ప్రగతిని తెలిపేలా ఏర్పాటు చేసిన స్టాల్స్‌ను ఆయన తిలకించి వివరాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ప్రజలనుద్దేశించి ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ప్రసంగించారు. సీఎం రేవంత్‌రెడ్డి నేతృత్వంలో అన్ని రంగాల్లో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు పరుగులు పెడుతూ దేశానికే ఆదర్శవంతంగా నిలుస్తున్నాయన్నారు. ప్రజా సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం ముందం జలో ఉందన్నారు. అభయ హస్తం ఆరు గ్యారెంటీల అమలులో చిత్త శుద్ధితో ఉందన్నారు. ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం కల్పించడం వల్ల ఎంతో మంది మహిళలకు ప్రయోజనం దక్కుతుందని తెలిపారు.

రూ. 500లకే గ్యాస్ సిలెండర్ పథకం ద్వారా జిల్లాలో ఇప్పటివరకు 2,83,725 కుటుంబాలకు లబ్ది చేకూరిందన్నారు. జిల్లా వ్యాప్తంగా గృహ జ్యోతి పథకం కింద 200 యూనిట్లలోపు గల 1,94,073 మంది విద్యుత్ వినియోగదారులకు ఉచిత విద్యు త్ అందించామని వివరించారు. రైతు రుణ మాఫీ కార్యక్రమం కింద మొదటి విడతలో జిల్లా వ్యాప్తంగా 39,229 మందికి రూ. 206.21 కోట్లు, రెండవ విడతలో రూ. 169.11 కోట్లు రైతుల ఖాతాల్లో జమ చేశామన్నారు. రైతు బీమా పథకం కింద జిల్లాలో 4,242 కుటుంబాలకు రూ. 212 కోట్ల బీమా అందజేశామన్నారు. వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా ఈజీఎస్ ద్వారా 24.30 లక్షల మొక్కలు నాటామన్నారు. ఈజీఎస్ పథకంలో భాగంగా 1,67,612 కుటుంబాలకు రూ. 33.25 లక్షల పనిదినాలను కల్పించి వేతన రూపంలో రూ. 7,545 కోట్లు చెల్లించా మన్నారు. మెప్మా ద్వారా మహిళలకు 2024-25 ఆర్థిక సంవత్సరంలో రుణాలను అందించా మని, మహిళలకు ఆర్థికంగా ఎదగాలన్న సంకల్పంతో 184 మహిళా సంఘాలకు రూ. 20.98 కోట్లు బ్యాంకు లింకేజీ రుణాలు అందించామని తెలిపారు. జిల్లా సమగ్రాభివృద్ధికి తోడ్పతున్న అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది, ప్రజా ప్రతినిధులు, స్వచ్ఛంద సంస్థల సభ్యులు, యువజన, మహిళా సంఘాల సభ్యులు, స్వాతంత్ర్య సమరయోధులు అందరికీ ధన్యవాదాలు తెలుపుతున్నట్లు ప్రకటించారు. కార్యక్రమంలో జగిత్యాల, కోరుట్ల ఎమ్మెల్యేలు డాక్టర్ మాకునూరి సంజయ్‌కుమార్, డాక్టర్ కల్వకుంట్ల సంజయ్, ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్‌రెడ్డి, జిల్లా జడ్జి నీలిమ, కలెక్టర్ సత్య ప్రసాద్, ఎస్పీ అశోక్‌కుమార్, అదనపు కలెక్టర్లు రాంబాబు, గౌతమ్ రెడ్డి, పలువురు అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

జగిత్యాలరూరల్ : జిల్లా కేంద్రంలో స్వాతంత్ర్య వేడుకలు బుధవారం ఘనంగా జరిగాయి. జిల్లా కోర్టులో ప్రధానన్యాయమూర్తి నీలిమ జాతీయ జెండాను ఎగురవేయగా న్యాయమూర్తులు పాల్గొన్నారు. కలెక్టర్ క్యాంప్ కార్యాలయంతో పాటు జడ్పీ కార్యాలయంలో జడ్పీ స్పెషల్ ఆఫీసర్ హోదాలో కలెక్టర్ సత్య ప్రసాద్ జాతీయపతాకాలను ఆవిష్కరించారు. అనంతరం సమీకృత కార్యాలయాల సముదాయాల్లో త్రివర్ణపతాకాన్ని ఎగురవేశారు. ఆర్డీవో కార్యాలయంలో మదు సూధన్, ఎస్పీక్యాంప్, డీపీవో కార్యాలయంపై ఎస్పీ అశోక్‌కుమార్ జాతీయ జెండాలను ఎగురవేయగా ఎమ్మెల్యే క్యాంపుకార్యాలయంలో ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ జెండాను ఎగురవేశారు. బల్దియా కార్యాలయంపై చైర్‌పర్సన్ ఆడువాల జ్యోతిలక్ష్మణ్, డీఎస్పీ కార్యాలయంలో డీఎస్పీ రఘుచందర్, ప్రభుత్వ ఆస్పత్రిపై సూపరింటెండెంట్ రాములు జెండా ఆవిష్కరించారు. ఇందిరాభవన్‌లో ప్రభుత్వవిప్‌లక్ష్మణ్‌కుమార్ జెండా ఎగుర వేయగా ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి పాల్గొన్నారు. తహసీల్ చౌరస్తాకూడలి వద్ద నిర్వహించిన స్వాతంత్ర్యవేడుకల్లో ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి, బల్దియా చైర్‌పర్సన్ ఆడువాల జ్యోతి, డీఎస్పీ రఘుచందర్ పాల్గొన్నారు. జిల్లా కేంద్రంలోని ఆర్యవైశ్య మహాసభకార్యాలయంలో మైలారపు లింబాద్రి, చాంబర్ ఆప్ కామర్స్ అధ్యక్షుడు కమటాల శ్రీనివాస్ గీతాభవన్‌లో జెండా ఎగురవేశారు.

ఆకట్టుకున్న సాంస్కృతిక ప్రదర్శనలు

జగిత్యాల: పట్టణంలోని పోలీస్ పెరేడ్ గ్రౌండ్‌లో గురువారం నిర్వహించిన స్వాతంత్ర్య వేడుకల్లో భాగంగా పలువురు విద్యార్థినీ విద్యార్థులు ఇచ్చిన సాంస్కృతిక ప్రదర్శనలు విశేషంగా ఆకట్టుకున్నాయి. పలు దేశ భక్తి, సినీ, జానపద గేయాలపై చిన్నారులు ఇచ్చిన ప్రదర్శనలు అలంరించాయి. ప్రజాప్రతినిధులు, అధికారులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ధర్మపురి: ధర్మపురి పట్టణంలో, మండలంలో స్వాతంత్ర్య వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్‌కుమార్, చైర్‌పర్సన్ సంగి సత్యమ్మ, జూనియర్ సివిల్ జడ్జి శ్యాంప్రసాద్, డీసీఎంఎస్ చైర్మన్ ఎల్లాల శ్రీకాంత్‌రెడ్డి జెండాను ఎగురవేశారు. తహసీల్దార్ కృష్ణచైతన్య, మండల ప్రత్యేక అధికారి ఏడీఏ రాంచందర్, ప్రభుత్వ ఆసుపత్రిలో డాక్టర్ రాజు, సీఐ రాంనర్సింహారెడ్డి, ఎక్సైజ్ సీఐ మహేందర్‌సింగ్, అటవీ రేంజి ఆఫీస్‌లో ఎఫ్ఆర్‌వో శ్రీనాథ్, వ్యవసాయ శాఖ, పీఆర్ ఆఫీసుల్లో ఏడీఏ రాంచంద్రం, పీఆర్ డీఈ ఈ లక్ష్మణ్‌రావు, ఐసీడీఎస్‌లో సీడీపీవో వాణిశ్రీ, జైనా, తిమ్మాపూర్ పీఏసీ ఎస్‌ల్లో చైర్మన్లు సౌళ్ల నరేష్, సాయిని సత్యనారాయణ జెండా ను ఎగురవేశారు. ట్రాన్స్ కో ఏడీఈ సింధూర్ శర్మ, ఏఈఈలు రవి, అశోక్, కేడీసీసీ బీలో మేనేజర్ శ్రీలక్ష్మీ, ఎంఆర్‌సీలో ఎంఐఎస్ కో ఆర్డినేటర్ వనిత వారి వారి కార్యాలయాల్లో జెండాను ఎగుర వేశారు. వివిధ కూడళ్ల వద్ద ప్రెస్ క్లబ్ అధ్యక్షులు మదు మహాదేవ్, బీఆర్ఎస్, కాంగ్రెస్, బీజేపీ బాధ్యులు ఆకుల రాజేష్, రాజేష్, లవణ్, నరేష్ జెండా ఎగుర వేశారు. విద్యార్థినుల కోలాట నృత్య ప్రదర్శన ఆకట్టుకున్నాయి. మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్‌రెడ్డి, ఎంపీడీవో రవీందర్, పీఆర్ ఏఈఈలు ముకరం, చలపతి రాజు, డిప్యూటీ తహసీల్దార్ సుమన్, ఎంపీవో నరేష్ కుమార్, మున్సిపల్ వైస్ చైర్మన్ రామయ్య, టీపీసీసీ సభ్యులు, మండల కాంగ్రెస్ అధ్యక్షులు సంగన భట్ల దినేష్ పాల్గొన్నారు.

కోరుట్ల: పట్టణంలో పలు ప్రభుత్వ కార్యాలయాలలో అధికారులు, ప్రజాపత్రినిదులు స్వాతంత్ర వేడుకలను నిర్వహించారు. ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ జెండా ఎగురవేసి పలు ప్రాంతాలలో జెండా కార్యాక్రమంలో పాల్గొన్నారు. ఆర్డీవవో ఆనంద్ కుమార్, మున్సిపల్ చైర్మెన్ అన్నం లావణ్య, కాంగ్రెస్ నియోజవర్గ ఇన్‌చార్జి జువ్వాడి నర్సింగరావు, అధికారులతో కలిసి జెండాను ఎగురవేసారు. తహసీల్దార్ కిషన్, టీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు అన్నం అనిల్, కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జు జువ్వాడి నర్సింగరావు, జువ్వాడి కృష్ణారావులు వేడుకలో పాల్గొన్నారు. బిజేపీ రాష్ట్ర నాయకుడు సురభి నవీన్ రావు, టీడీపీ ఆధ్వర్యంలో మానుక ప్రవీణ్, సి. ప్రభాకర్ భవనంలో సీపీఐ నాయకులు చెన్న విశ్వనాథం, సుతారి రాములు, ఐఎఫ్‌టీయు ఆధ్వర్యంలో చింత భూమేశ్వర్ జెం డాలను ఎగురవేశారు. సహకార సంఘంలో బీంరెడ్డిలు జెండాను ఎంగర వేసారు.

జగిత్యాల అర్బన్: జిల్లా కేంద్రంలోని అన్ని కార్యాలయాలతో పాటు, ఆయా రాజకీయ పార్టీలు, కుల సంఘాలు, విద్యాసంస్థలు ఇతర యూనియన్ నాయకులు తమ కార్యాలయాల వద్ద జాతీయ జెండాను ఆవిష్కరించి వేడుకలు జరుపుకున్నారు. పట్టణంలోని తహసీల్ చౌరస్తా వద్ద బీజేపీ రాష్ట్ర నాయకులు ముదుగంటి రవీంధర్‌రెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించగా, బైపాస్‌లోని జ్ఞాన అకాడమీలో డైరెక్టర్ గుండ కార్తీక్ జెండాను ఆవిష్కరించారు. పట్టణంలోని అల్ఫోర్స్ విద్యాసంస్థలైన పాఠశాలలు, కళాశాలల్లో వేడుకలు వైభవంగా నిర్వహించారు. బీజేపీ జిల్లా, నియోజకవర్గ పార్టీ కార్యాలయాల్లో జిల్లా అధ్యక్షుడు సత్యనారాయణరావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు శ్రావణి జెండా ఆవిష్కరించారు. బీఆర్ఎస్ జిల్లా పార్టీ జిల్లా అధ్యక్షుడు కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు ఆధ్వర్యంలో పార్టీ శ్రేణుల నడుమ మువ్వన్నెల జెండాను ఆవిష్కరించారు. మాజీ జడ్పీ చైర్‌పర్సన్ దావ వసంత, వైస్ చైర్మన్ హరిచరణ్‌రావు, మాజీ జడ్పీటీసీ రాంమోహన్ రావుతో పాటు బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి పట్టణంలోని ఇందిరాభవన్‌తో పాటు తహసీల్ చౌరస్తా, కోర్టు కార్యాలయం, కో ఆపరేటివ్ బ్యాంకు, వర్తక సంఘాలలో నిర్వహించిన వేడుకల్లో పాల్గొన్నారు. నిత్యజ నగణమన బృందం ఆధ్వర్యంలో పట్టణంలోని స్థానిక టవర్ సర్కిల్ వద్ద జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో ము న్సిపల్ చైర్‌పర్సన్ అడువాల జ్యోతి, డీఎస్పీ రఘుచందర్, సీనియర్ నాయకులు మహంకాళి రాజన్నతో పాటు నిర్వాహకులు ఉత్తూరి గంగాధర్ ప్రజలు పాల్గొన్నారు. రామకృష్ణ, ఎస్ఎస్‌వీ డిగ్రీ కళాశాలలకు చెందిన సుమారు 200 మంది విద్యార్థినులు ఫ్లాష్ మాబ్ పేరిట పట్టణంలోని పలు కూడళ్లలో చేపట్టిన నృత్య ప్రదర్శనలు ఆహుతులను అలరించాయి. వ్యవసాయ కళాశాలలో ము వ్వన్నెల జెండా ఆవిష్కరణలు అంబరాన్నంటాయి. ఏడీఆర్ శ్రీనివాస్, శాస్త్రవేత్తలు పాల్గొన్నారు.




ధర్మపురిలో జెండావందనం చేస్తున్న విప్ అడ్లూరి లక్ష్మణ్‌కుమార్




ఆకట్టుకున్న విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు


వేడుకలకు హాజరైన ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్

ఉత్తమ సేవలకు 'ప్రశంస'


ప్రశంసా పత్రం అందుకుంటున్న అదనపు కలెక్టర్ గౌతం రెడ్డి


మధుసూదన్ జగిత్యాల ఆర్‌డీఓ | సాయిబాబా, బీసీ వెల్ఫేర్ జిల్లా అధికారి | రఘువరన్, డీఆర్‌డీవో | రాజుకుమార్, ఎస్సీ వెల్ఫేర్ జిల్లా అధికారి | బోనగిరి వరేశ్ జిల్లా సంక్షేమ అధికారి | ఎంఏ హకీం కలెక్టరేట్ కార్యాలయ హెడ్ - సూపరింటెండెంట్ | వకీల్ మెట్‌పల్లి నాయబ్ తహసీల్దార్ | విష్ణువర్ధన్‌రెడ్డి మెట్‌పల్లి మున్సిపల్ ఎన్విరాన్‌మెంట్ ఇంజనీర్ | ముజీబ్ ఉర్ రహమన్ మెట్‌పల్లి మున్సిపల్ సానిటేషన్ జవాన్ | గిద్దె చంద్రయ్య ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల వైస్ ప్రిన్సిపాల్,జగిత్యాల

కృష్ణచైతన్య, తహసీల్దార్ ధర్మపురి | గంగాధర్ జగిత్యాల ఐకేపీ ఏపీఎం ఒడెల | గాజుల నిరంజన్ మెట్‌పల్లి గురుకుల పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ | పవిత రాణి స్పెషల్ జూనియర్ అసిస్టెంట్ | కొండ రఘుపతి పోలీసు కార్యాలయ ఐటీ విభాగం,జగిత్యాల | వెంకటేశ్, కలెక్టర్ పీసీ | వాణిశ్రీ, ఐసీడీఎస్ ధర్మపురి సీడీపీఓ | రజిత మెప్మా టీఎంసీ | నల్ల కొండయ్య, డీపీఆర్ఓ టైపిస్ట్ | జగన్, డీపీఆర్ఓ ఆఫీస్ సబార్డినేట్









తల్లిని పట్టించుకోని కుమారులపై కేసు

మానకొండూర్, ఆగస్టు 15: తల్లిని భోజనం పెట్టకుండా పట్టించుకోని కుమారులపై గురువారం కేసు నమోదు చేసినట్లు సీఐ సదన్‌కుమార్ తెలిపారు. సీఐ తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని వెల్ది గ్రామానికి చెందిన వడ్లూరి మల్లమ్మ (75) భర్త కనుకయ్య రెండేళ్ల క్రితం అనారోగ్యంతో మృతి చెందాడు. ఈ దంపతులకు ఇద్దరు కుమార్తెలు, ఇద్దరు కుమారులు ఉన్నారు. అందరికీ పెళ్లిళ్లు చేశారు. కనుకయ్య సింగరేణిలో ఉద్యోగం చేశాడు. రిటైర్డు అయిన అనంతరం స్వగ్రామంలో రెండు ఎకరాల భూమిని కొనుగోలు చేసి వ్యవసాయం చేస్తు కుటుంబాన్ని పోషించుకునేవాడు. వృద్ధాప్యం రావడంతో ఇద్దరు కుమారులు వడ్లూరి కిష్టయ్య, వడ్లూరి కిరణ్‌కు చెరో ఎకరం భూమితో పాటు ఇల్లును సైతం సమానంగా పంపిణీ చేశాడు. తండ్రి మృతి చెందడంతో తల్లికి చెరో నెల భోజనం పెట్టాలని నిర్ణయించారు. పెద్ద కుమారుడు గ్రామంలోనే ఉంటున్నాడు. చిన్న కొడుకు ఉపాధి నిమిత్తం హైదరాబాద్‌లో కుటుంబంతో ఉంటున్నారు. చిన్న కొడుకుకు ఇచ్చిన ఇం ట్లోనే చిన్న గదిలో మల్లమ్మ ఉంటు న్నది. కాగా కుమారులు కొద్ది రోజులుగా భోజనం పెట్టకపోవడమే కాకుండా ఇంటి నుంచి గెంటివేశారు. దీంతో మల్లమ్మ ఆరుబయటనే ఆహారం లేకుండా ఉంటుందని గ్రామస్థులు పోలీసులకు సమాచారం ఇచ్చారు. సీఐ సదన్‌కుమార్ గురువారం గ్రామానికి వెళ్లారు. మల్లమ్మ భర్త కనుకయ్య ఫొటోను చూపిస్తూ సీఐ ఎదుట విలపించింది. ఇంటికి వేసిన తాళాలను గ్రామస్థులు పగులగొట్టారు. ఈ ఇంటిలోనే ఉండాలని వృద్ధురాలికి సీఐ సూచించారు. అనంతరం గ్రామంలో ఉ న్న పెద్ద కొడుకుకు సీఐ కౌన్సెలింగ్ నిర్వహించారు. వృద్ధురాలి మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

రైస్ మిల్లు నిర్మాణం చేపట్టొద్దు

- రైతుల ఆందోళన

శంకరపట్నం, ఆగస్టు 15: మండలంలోని ఆముదాలపల్లిలో రైస్ మిల్లు నిర్మాణం చేపట్టొద్దని సమీప రైతులు గురువారం ఆందోళనకు దిగారు. ఈ సందర్భంగా దొంగల తిరుపతి, ఎర్ర సంపత్ తదితరులు మాట్లాడుతూ ఆముదాలపల్లి గ్రామానికి చెందిన గాజుల శ్రీనివాస్ ఈ మధ్య 271 సర్వే నంబర్‌లో సుమారు ఎకరం స్థలం కొనుగోలు చేశారని చెప్పారు.. రైస్ మిల్లు నిర్మాణం చేపట్టేందుకు పర్మిషన్ కోసం ప్రయత్నిస్తున్నట్లు తెలిపారు. కాగా రైస్‌మిల్లు నిర్మాణం చేపట్టే 271 సర్వే నంబర్‌ను అనుకొని 269/ఏ/2 ఇంటి నిర్మాణం కోసం గతంలో నాలా పర్మిషన్ తీసుకున్నట్లు చెప్పారు.. ఆ స్థలంలో ఇల్లు నిర్మాణం చేసుకుంటామన్నారు. ఇళ్ల స్థలాల పక్కకు రైసమిల్లు నిర్మాణం చేపడితే కాలుష్యంతో తాము ఇబ్బంది పడతామన్నారు. ఈ సమీపంలో గతంలోని బండ్ల బాటను పెద్ద బాటగా చూపించి అనుమతులు పొందుటకు ప్రయత్నిస్తున్నారని వారు ఆరోపించారు. అధికారులు స్పందించి రైస్‌మిల్లు నిర్మాణం చేపట్టకుండా అనుమతులు నిలిపివేయాలని వారు కోరారు.

ఆవు దాడిలో పలువురికి గాయాలు

కోల్‌సిటీ, ఆగస్టు 15: గోదావరిఖని తిలక్‌నగర్, విఠల్‌నగర్‌లలో గురువారం ఓ ఆవు జనంపై దాడి చేసింది. రేబిస్ వ్యాధికి గురైన ఈ ఆవు జనంపై దూసుకువచ్చి దాడి చేసింది. దీంతో పలువురికి గాయాలయ్యాయి. మూడు డివిజన్లకు చెందిన సుమారు 50మంది ఈ ఆవును బంధించేందుకు నానా తంటాలు పడ్డారు. కార్పొరేషన్ శానిటేషన్ సిబ్బంది గోవుల రక్షణ చేసే ఒక స్వచ్ఛంద సంస్థ సభ్యులు ఎట్టకేలకు దానిని బంధించి ఇందిరానగర్‌కు తరలించారు. అగాయి ఆవులపై పిచ్చి కుక్కలు దాడి చేయడం వల్ల అవి రేబిస్ వ్యాధికి గురవుతున్నాయి. ఒక్క వారంలోనే ఈ తరహా మూడు ఘటనలు చోటు చేసుకున్నాయని స్థానికులు ఆందోళన చెందుతున్నారు.

రోడ్డు ప్రమాదంలో విద్యార్థి మృతి

శంకరపట్నం, ఆగస్టు 15: శంకరపట్నం మండలం మొలంగూర్ శివారులో కరీంన గర్-వరంగల్ రహదారిపై బుధవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో విద్యా ర్థి మృతి చెందాడు. ఈ ప్రమాదంలో మరో యువకుడు గాయపడ్డాడు. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని లింగాపూర్ గ్రామానికి చెందిన గౌరవేణి ప్రశాంత్ బుధవారం రాత్రి తన బైక్ పైన అదే గ్రామానికి చెందిన చల్లూరి నిఖిల్ (15)ను తీసుకొని పెట్రోల్ కోసం మొలంగూర్ ఎక్స్ రోడ్ వద్ద ఉన్న బంక్‌కు వెళ్లారు. ప్లాస్టిక్ సీసాలో పెట్రోల్ తీసుకుని తిరిగి వెళ్తున్నప్పుడు ప్రశాంత్ తన బైక్‌ను అతివేగంగా అజాగ్రత్తగా నడపడంతో బైక్‌పైన వెనకాల కూర్చున్న చల్లూరి నిఖిల్ రోడ్డుపైన పడిపోయాడు. తలకు బలమైన గాయమై అక్కడికక్కడే మృతి చెందాడు. నిఖిల్ తల్లి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ కొత్తపల్లి రవి తెలిపారు.

సీసీ రోడ్డు పనులు ప్రారంభం

జమ్మికుంట, ఆగస్టు 15: జమ్మికుంట పట్టణంలోని హౌసింగ్‌బోర్డు కాలనిలో ఐదు లక్షల నిధులతో చేపట్టే సీసీ రోడ్డు పనులను కౌన్సిలర్ శ్రీపతి నరేష్ గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ మాట్లాడుతూ పనులు త్వరగా పూర్తి చేస్తామని తెలిపారు.

ఇండియన్ పోలీస్ మెడల్ అందుకున్న హెడ్ కానిస్టేబుల్


ముఖ్యమంత్రి చేతులమీదుగా మెడల్‌ను అందుకుంటున్న శ్రీనివాస్

కరీంనగర్ క్రైం, ఆగస్టు 15: అత్యుత్తమ సేవలు అందించిన పోలీసులకు అందించే ప్రతిష్ఠాత్మకమైన ఇండియన్ పోలీస్ మెడల్(ఐపీఎం)ను కరీంనగర్ ఇంటెలిజెన్స్ విభాగంలో పనిచేస్తున్న హెడ్ కానిస్టేబుల్ ఉండింటి శ్రీనివాస్ గురువారం హైదరాబాద్‌లో స్వాతంత్ర్య వేడుకల్లో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చేతుల మీదుగా అందుకున్నారు. మానకొండూర్‌కు చెందిన శ్రీనివాస్ కానిస్టేబుల్‌గా పోలీసుశాఖలో చేరి ఇప్పటి వరకు సేవా పతకం, 26 క్యాష్ రివార్డులు, 18 జీఎస్ఇలు, 1 కమాండేషన్, 9 ప్రశంసా పత్రాలు అందుకున్నాడు. ధర్మపురి, కరీంనగర్ టూటౌన్, అడవి ముత్తారం, పోత్కపల్లి, కరీంనగర్ వన్‌టౌన్, స్పెషల్ బ్రాంచ్ కరీంనగర్, స్పెషల్ బ్రాంచ్ సిరిసిల్ల, గంభీరావుపేటలో పనిచేశాడు. ప్రస్తుతం కరీంనగర్ ఇంటెలిజెన్స్ విభాగంలో హెడ్ కానిస్టేబుల్‌గా పనిచేస్తున్నాడు.

గోదావరిఖని బస్టాండ్ కాలనీలో వివాదం

- ఏఐటీయూసీ, ఐఎన్‌టీయూసీ మధ్య గొడవ

కోల్‌సిటీ, ఆగస్టు 15: గోదావరిఖని బస్టాండ్ కాలనీలో బుధవారం రాత్రి వివాదం చోటు చేసుకుంది. ఏఐటీయూసీ డిప్యూటీ జనరల్ సెక్రటరీ మడ్డి ఎల్లయ్య, ఐఎన్‌టీ యూసీ నాయకురాలు జనగామ స్వప్న మధ్య గొడవ జరిగింది. పరస్పర దూషణలు, దాడుల వరకు పరిస్థితి వెళ్లింది. ఈ గొడవలో జనగామ స్వప్న తలకు రక్తగాయమైంది. తనపై ఏఐటీయూసీ నాయకులు మడ్డి ఎల్లయ్య, విజయ్, రమేష్, శ్రీనివాస్‌రెడ్డి దాడి చేసినట్టు బాధితురాలు ఆరోపించింది. కాగా తన నివాసంలో బంధువుల కుటుంబ వివాదంపై మాట్లాడుతుండగా స్వప్న అక్కడికి వచ్చి గొడవ చేసిందని ఏఐటీయూసీ నాయకులు మడ్డి ఎల్లయ్య తెలిపారు. ఇరు వర్గాలు పరస్పరం గోదావరిఖని వన్‌టౌన్‌లో ఫిర్యాదు చేశాయి. విచారణ జరుపుతున్నట్టు సీఐ ఇంద్రసేనారెడ్డి తెలిపారు.


దాడిలో గాయపడిన జనగామ స్వప్న

హెల్త్ అసిస్టెంట్ వేధిస్తున్నాడని పెట్రోల్ పోసుకున్న అవుట్ సోర్సింగ్ ఉద్యోగి


ఒంటిపై పెట్రోల్ పోసుకున్న అవుట్ సోర్సింగ్ ఉద్యోగి విజయ్‌కుమార్

కోల్‌సిటీ, ఆగస్టు 15: పెద్దపల్లి జిల్లా రామగుండం కార్పొరేషన్ శానిటేషన్ విభాగంలో పనిచేసే అవుట్ సోర్సింగ్ ఉద్యోగి విజయ్‌కుమార్ గురువారం ఒంటిపై పెట్రోల్ పోసుకుని ఆత్మహత్యకు యత్నించాడు. నగరపాలక సంస్థలో డీజిల్ బాధ్యతలు చూసే హెల్త్ అసిస్టెంట్ తనను వేధిస్తున్నాడని ఆరోపించాడు. గురువారం స్వాతంత్ర్య వేడుకల్లో భాగంగా కార్యాలయ ఆవరణలో మేయర్ అనీల్ కుమార్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి ప్రసంగిస్తుండగా అక్కడికి చేరుకున్న విజయ్‌కుమార్ ఒంటిపై పెట్రోల్ పోసుకున్నాడు. వెంటనే పక్కన ఉన్న శానిటేషన్ ఉద్యోగులు, కార్మికులు అడ్డుకుని దూరంగా లాక్కువెళ్లారు. తనను హెల్త్ అసిస్టెంట్ కిరణ్ కుమార్ నానా రకాలుగా వేధిస్తున్నాడని, ట్రాలీ డ్రైవర్ అయిన తనకు ట్రాలీ ఇవ్వకుండా పలు ఇబ్బందులకు గురిచేస్తున్నాడని ఆరోపించాడు. ఒకరోజు రామగుండం, ఒక రోజు యైటింక్లయిన్‌కాలనీ అంటూ ఇష్టానుసారంగా పంపుతున్నాడని, డబ్బులు ఇచ్చిన వారికి డ్రైవర్ జాబితాలో వేతనాలు ఇచ్చి తనకు మాత్రం వేతనాలు ఇవ్వడం లేదని ఆరోపించారు. అలాగే ఈ విషయమై రాష్ట్ర ఎస్సీ కమిషన్ సభ్యులు కొంకటి లక్ష్మీనారాయణకు విజయ్ కుమార్ ఫిర్యాదు చేశారు. సమస్యను పరిశీలించి తగిన న్యాయం చేయాలని ఆయన మేయర్ బంగి అనీల్ కుమార్‌కు సూచించారు.

కోలాహలంగా తీజ్ పండుగ

గంభీరావుపేట, ఆగస్టు 15: రాజన్న సిరిసిల్ల జిల్లా, జగిత్యాల జిల్లాల్లో పలు చోట్ల గురువారం తీజ్ పండుగను కోలాహలంగా నిర్వహించారు. గంభీరావుపేట మండలం లింగన్నపేటతండ, జగదాంబతండాల్లో గురువారం తీజ్ ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. గోధుమలతో చేసిన తీజ్‌ను తొమ్మిది రోజుల పాటు పూజిస్తారు. తొమ్మిది రోజుల అనంతరం సంప్రదాయంగా నృత్యాలతో వెళ్లి సమీప చెరువుల్లో గోదుమనారు తీజ్‌ను నిమజ్జనం చేశారు. పెద్ద సంఖ్యలో రెండు గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

ఇబ్రహీంపట్నం: మండలంలోని తిమ్మాపూర్ తాండ గ్రామంలో గురువారం తండా ప్రజలు తీజ్ పండుగను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా మహిళలు నృత్యాలు, ఆటపాటలు అకట్టుకున్నాయి. మహిళలు ఎంతో నిష్టతో గోధుమ గడ్డిని పెంచి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గూడ శ్రీకాంత్‌రెడ్డి, ఎస్సీ సెల్ అధ్యక్షులు దూదిగం గంగాధర్, కిసాన్ సెల్ అధ్యక్షులు క్యాతం తిరుపతిరెడ్డి, నాయకులు మహిపాల్ నాయక్, శేఖర్‌రెడ్డి, అశోక్ పాల్గొన్నారు.

కథలాపూర్: మండలంలోని రాజారాం తండాలో గురువారం జరిగిన తీజ్ ఉత్సవాల్లో వేములవాడ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. గిరిజనుల సాంప్రదాయ పండగ తీజ్ వేడుకలను నిర్వహించారు. ఎమ్మెల్యేకు గిరిజ నులు ఘన స్వాగతం పలికారు. మొలకెత్తిన విత్తనాలను తలపై పెట్టుకుని ఊరి చివర దాకా చిన్నారులు, మహిళలు డప్పు చప్పుళ్ళతో చేరుకున్నారు. కార్యక్రమంలో నాగరాజు, తిరుపతినాయక్, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.


రాజారాం తండాలో తీజ్ ఉత్సవాల్లో పాల్గొన్న విప్ ఆది శ్రీనివాస్


తిమ్మాపూర్ తండాలో తీజ్ ఉత్సవాలు నిర్వహిస్తున్న మహిళలు


లింగన్నపేటలో తీజ్‌ను ఊరేగిస్తున్న యువతులు

కాకతీయ కాలువకు కొనసాగుతున్న నీటి విడుదల


శ్రీరాంసాగర్ ప్రాజెక్టులో నీటి నిల్వలు

జగిత్యాల, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి): శ్రీరాంసాగర్ ప్రాజెక్టు నుంచి కాకతీయ కాలువకు నీటి విడు దలను గురువారం అధికారులు కొనసాగించారు. ప్రాజెక్టు నుంచి కాకతీయ కాలువకు 3,000 క్యూసెక్కుల నీటిని వదులుతున్నారు. ఎస్సారెస్పీలోకి 4,303 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో వచ్చి చేరుతోంది. ప్రాజెక్టులో ప్రస్తుతం 48.07 టీఎంసీల నీరు నిల్వ ఉంది. మిషన్ భగీరథ, సాగు నీటి కాలువలు, ఇతర అవసరాలకు 4,303 క్యూసెక్కుల నీటిని వదులుతున్నారు.

మిడ్ మానేరులోకి ఎత్తిపోతలు

పెద్దపల్లి, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి): శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టు నుంచి మిడ్ మానేరులోకి ఎత్తిపోతలు కొనసాగుతున్నాయి. గురువారం సాయంత్రం వరకు ప్రాజెక్టులోకి ఎగువ ప్రాంతం నుంచి 1,537 క్యూసెక్కుల వరద నీరు వస్తుండగా నంది, గాయత్రి పంప్‌హౌస్‌ల ద్వారా మిడ్ మానేరులోకి ఒక మోటార్ ద్వారా 3,150 క్యూసెక్కుల నీటిని ఎత్తిపోస్తున్నారు. ఎన్టీపీసీకి, హైదరాబాద్, ఆయా నియోజకవర్గాల ప్రజల తాగు నీటి అవసరాల కోసం 452 క్యూసెక్కుల నీటిని సరఫరా చేస్తున్నారు. ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటి మట్టం 20.175 టీఎంసీలు కాగా, ప్రస్తుతం 13.824 టీఎంసీల నీళ్లు మాత్రమే ఉన్నాయి. ప్రాజెక్టు ఎగువ ప్రాంతంలో వర్షాలు లేక వరద తగ్గుముఖం పట్టడంతో కేవలం ఒక మోటార్ నుంచే నీటిని ఎత్తిపోస్తున్నారు.

లారీపై నుంచి పడి హమాలీ మృతి

సుల్తానాబాద్, ఆగస్టు 15: గోదాములో పనిచేసే ఓ హమాలీ రాత్రి గదిలో ఉక్కపోత భరించలేక లారీపై పడుకొని నిద్రపోయాడు. ప్రమాదవశాత్తు నిద్రలో కింద పడడంతో తీవ్ర గాయాలతో ఆస్పత్రిలో మృతిచెందాడు. సుల్తానాబాద్ పట్టణంలోని రైల్వే స్టేషన్ పక్కనున్న ఓ గోదాములో బీహార్‌కు చెందిన నీతూ కుమార్ సదా(22) అనే హమాలీ పని చేస్తున్నాడు. బుధవారం రాత్రి గోదాం ఆవరణలో ఉన్న కార్మికుల గదిలో ఉక్కపోతగా ఉండడంతో గోదాం ఆవరణలో ఉన్న ఓ లారీపై పడుకున్నాడు. నిద్రలో లారీపై ఉన్న కవర్ జారీ అతను కిందపడడంతో తలకు బలమైన గాయమైంది. స్థానికంగా చికిత్స అనంతరం అతడిని ఎంజీఎంకు తరలిస్తుండగా గురువారం మృతిచెందాడు. తండ్రి త్రిభువన్ సదా ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ శ్రావణ్ కుమార్ తెలిపారు.

చికిత్స పొందుతూ యువకుడు..

సుల్తానాబాద్, ఆగస్టు 15: ప్రేమ విఫలమై ఓ యువకుడు ఆత్మహత్యా యత్నానికి పాల్పడ్డాడు. ఐదు రోజుల తర్వాత ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతిచెందాడు. సుల్తానాబాద్ మున్సిపాలిటీ విలీన గ్రామమైన సుగ్లాంపల్లికి చెందిన చెలకల వినయ్(21) ఈనెల 9న పురుగుల మందు తాగాడు. ఈ మేరకు ఓ సెల్ఫీ వీడియో కూడా సోషల్ మీడియాలో పెట్టాడు. కుటుంబ సభ్యులు వెంటనే ఆస్పత్రిలో చేర్పించగా, చికిత్స పొందుతూ ఐదు రోజుల తర్వాత బుధవారం మృతి చెందాడని ఎస్ఐ శ్రావణ్ కుమార్ తెలిపారు.

స్వగ్రామానికి చేరిన మృతదేహం


శ్రీనివాస్‌గౌడ్ (ఫైల్)

కోరుట్ల రూరల్, ఆగస్టు 15: మండలంలోని యూసుఫ్ నగర్ గ్రామానికి చెందిన ఉత్కం శ్రీనివాస్‌గౌడ్(49) మృతదేహం గురు వారం స్వగ్రామానికి చెరుకుంది. ఉత్కం శ్రీనివాస్ గౌడ్ ఉపాధి నిమిత్తం గల్ఫ్ దేశమైన గత ఆరు నెలల క్రితం అప్పు చేసి దుబాయికి వెళ్లాడు. గత నెల రోజుల క్రితం శ్రీనివాస్ గౌడ్ అక్కడ ఎండదెబ్బ తగి మృతి చెందినట్లు అతని స్నేహితులు, తోట కార్మికులు ఇంటికి ఫోన్ ద్వార సమాచారం అందించారు. గల్ఫ్ కార్మిక సంఘ ఆధ్వర్యంలో మృతదేహం నెల రోజుల తరువాత స్వగ్రామానికి చెరుకుంది. స్వగామానికి శ్రీనివాస్ మృత దేహం రావడంతో కుటుంబ సభ్యులు, బందువులు, స్నేహితుల రోదనలు మిన్నాటాయి. శ్రీనివాస్ గౌడ్ అంతక్రియలు స్నేహితులు డబ్బులు ప్రోగ్ చేసి నిర్వహించారు. ఉపాదికి 6 నెల క్రితం వెల్లిన శ్రీనివాస్ మృత దేహంగా రావడంతో ఆ గ్రామంలో విషాదం నింపింది. శ్రీనివాస్ కుటుంబంను ప్రభుత్వ పరంగా ఆదుకోవాలని గ్రామస్థులు కొరుతున్నారు. శ్రీనివాస్‌కు బార్య సుమలతతో పాటు కుమార్తె వైష్ణవి డీగ్రీ, అర్షవర్ధన్ కుమారుడు తొమ్మిదో తరగతి చదువుతున్నాడు.

ఫోన్ పే ద్వారా విద్యుత్ బిల్లులు చెల్లించవచ్చు

గణేశ్‌నగర్, ఆగస్టు 15: విద్యుత్ వినియోగదారులు ఇకపైన ఫోన్ పే, భీమ్ యాప్‌ల ద్వారా విద్యుత్ బిల్లులు చెల్లించవచ్చని టీజీ ఎన్పీడీసీఎల్ ఎస్ ఈ గంగాధర్ తెలిపారు. బీబీపీఎస్ సర్వీస్ వారితో ఒప్పందం కుదుర్చుకున్నామని పేర్కొన్నారు. వినియోగదారులు గమనించాలని సూచించారు.

పాఠశాలకు ఫర్నిచర్ అందజేత

గన్నేరువరం, ఆగస్టు 15: మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1998-99లో పదో తరగతి పూర్తి చేసిన పూర్వ విద్యార్థులు గురువారం వారు చదువుకున్న పాఠశాలకు 40వేల విలువ గల కంప్యూటర్, పోడియం, కార్పెట్లను గురువారం స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో భాగంగా ఎచ్ఎం రామయ్యకు అందజేశారు. అనంతరం పాఠశాల ఆవరణలో మొక్కలను నాటారు. కార్యక్రమంలో పూర్వవిద్యార్థులు ఐలయ్య అంజయ్య, రమేశ్, లక్ష్మణ్, ప్రభాకర్, రాము, ధీమంత్, శేఖర్, సునంద్, నర్సింహారెడ్డి, మల్లారెడ్డి, మధు, రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

చెల్లెలిపై అన్న దాడి

- ప్రేమ వ్యవహారంలో అనుమానంతోనే...

ఇబ్రహీంపట్నం, ఆగస్టు 15: మండలంలో ఓ వ్యక్తితో ప్రేమ వ్యవహారం నడిపిస్తుందన్న అనుమానంతో చెల్లెలిపై అన్న కర్రతో దాడి చేసి తీవ్రంగా గాయపరిచాడు. మెట్ పల్లి సీఐ నిరంజన్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం నిజామాబాద్ జిల్లా కమ్మర్‌పల్లి మండలం గాంధీనగర్‌కు చెందిన బోదసు మానస ఇబ్రహీంపట్నం మండలం అమ్మక్క పేట గ్రామ శివారులో బ్యాంక్ సెక్టార్‌కు సంబంధించిన వాటిలో కోచింగ్ తీసుకుం టోంది. మానస అన్న రాజు కూడా అదే సెంటర్‌లో కోచింగ్ తీసుకుంటున్నాడు. కొంత కాలంగా చెల్లెలి వ్యవహార శైలిపై అనుమానం వచ్చిన అన్న, చెల్లెల్ని పలుమార్లు మం దలించాడు. గురువారం స్వాతంత్ర్య వేడుకలు ముగించుకుని ఇంటికి వెళ్తున్న క్రమంలో మండలంలోని సత్యక్కపల్లె గ్రామ శివారులోని వరద కాలువ వైపు చెల్లెల్ని ద్విచక్ర వా హనంపై ఎక్కించుకుని నిర్మానుష్య ప్రదేశానికి తీసుకెళ్లి చెల్లెలిలో గొడవకు దిగాడు. కోపంతో చెల్లె తలపై కర్రతో తీవ్రంగా కొట్టి హత్యాయత్నానికి పాల్పడ్డాడు. తలపై తీవ్ర గాయాలు కావడంతో ప్రాణం పోయిందనుకుని వదిలేసి పరారయ్యాడు. అటుగా వెళ్తున్న రైతులు యువతిని చూసి పోలీసులకు సమాచారం ఇవ్వడంతో పోలీసులు అక్కడకు చేరుకుని యువతిని నిజామాబాద్ ఆసుపత్రికి తరలించారు. సంఘటన స్థలాన్ని మెట్‌పల్లి సీఐ నిరంజన్‌రెడ్డి పరిశీలించారు. యువతి తండ్రి రాములు ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు జరుపుతున్నట్లు సీఐ తెలిపారు. దాడి చేసిన రాజు పరారీలో ఉన్నట్లు సీఐ తెలిపారు.

అనారోగ్యంతో కౌన్సిలర్ మృతి


మర్రి పోచయ్య(ఫైల్)

మెట్‌పల్లి, అగస్టు 15(ఇబ్రహీంపట్నం): మెట్‌పల్లి పట్టణానికి చెందిన 14వ వార్డు కౌన్సిలర్, బీజేపీ సీనియర్ నాయకులు మర్రి పోచయ్య గురవారం అనారోగ్యంతో మృతి చెందాడు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం మర్రి పోచయ్య కొంత కాలంగా అనా రోగ్యంలో బాధపడుతున్నాడు. ఇటీవల బ్రెయిన్ స్ట్రోక్ రావడంతో వైద్యం కోసం హైదరా బాద్‌లో ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చేర్చి చికిత్స అందిస్తున్నారు. చికిత్స పొందుతున్న పోచయ్య పరిస్థితి విషమించి గురువారం మృతి చెందినట్లు తెలిపారు. పోచయ్య మృతితో పట్టణంలో, వార్డులో విషాదచాయలు అలుముకున్నాయి. పార్టీలో గుర్తింపు తెచ్చుకున్నారు. మర్రి పోచయ్య మరణం పార్టీకి తీరని లోటు అని బీజేపీ నాయకులు డాక్టర్ రఘు, బీజేపీ పట్టణ అధ్యక్షుడు రమేష్, బీజేవైఎం నాయకులు నవీన్, ఆర్మూర్ రంజిత్ తెలిపారు.

మాంసం దుకాణాల తనిఖీలు

కోల్‌సిటీ, ఆగస్టు 15: స్వాతంత్ర్య దినోత్సవం రోజు మాంసం విక్రయాలు జరుపుతున్న మటన్, చికెన్ దుకాణాలపై గురువారం రామగుండం నగరపాలక సంస్థ పారిశుధ్య సిబ్బంది తనిఖీలు జరిపారు. ఈ సందర్భంగా దుకాణాల నుంచి 10కిలోల మాసం, నాలుగు వెయింగ్ మిషన్లను స్వాధీనం చేసుకున్నారు. స్వాధీనం చేసుకున్న మాంసాన్ని పంచనామా చేసి పూడ్చివేశారు శానిటరీ ఇన్‌స్పెక్టర్లు నాగభూషణం, సునీల్ పాల్గొన్నారు.

విద్యుత్ శాఖ ఉద్యోగులకు ఉత్తమ అవార్డులు


సీఎండీ వరుణ్‌రెడ్డి చేతుల మీదుగా అవార్డు అందుకుంటున్న ఏడీఈ రాజు

కరీంనగర్ రూరల్, ఆగస్టు 15: ఉత్తర విద్యుత్ పంపిణీ ఆధ్వర్యంలో గుర్తించిన కరీంనగర్ మండల పరిధిలోని ఉత్తమ ఉద్యోగులకు గురువారం హన్మకొండలోని విద్యుత్‌భవన్‌లో నిర్వహించిన కార్యక్రమంలో అవార్డులను అందజేశారు. కరీంనగర్ రూరల్ డివిజన్ పరిధిలో ఉత్తమ ఏడీఈ కొలుపుల రాజు, బొమ్మకల్ ఏఈ తిరుపతి, మొగ్దుంపూర్ ఏఈ నరేష్‌లకు సీఎండీ వరుణ్‌రెడ్డి ప్రశంసాపత్రాలతో పాటు అవార్డులను అందజేశారు. విద్యుత్ సమస్యలను సకాలంలో పరిష్కరించడంతో పాటు వినియోగ దారులకు సేవలందించిన డిస్కం నుంచి ఉత్తమ ఉద్యోగులుగా బహుమతులు పొందిన ఏడీఈ రాజు, ఏఈ తిరుపతి, నరేష్‌కు శుభాకాంక్షలు తెలిపారు.

ఇంట్లో ప్రార్థనలు..అడ్డుకున్న స్థానికులు

కరీంనగర్ క్రైం, ఆగస్టు 15: తీగలగుట్టపల్లిలోని ఆర్టీసీ కాలనీ రోడ్‌నంబర్-7లో గురువారం ఒక ఇంటిలో కొందరు ప్రార్థనల పేరిట పెద్దగా మైక్ సౌండ్ పెట్టి ఇబ్బంది కలిగిస్తున్నారని స్థానికులు అడ్డుకుని పోలీసులకు ఫిర్యాదు చేశారు. వెంటనే పోలీసులు సంఘటనా స్థలానికి వెళ్లి స్థానికులకు ఇబ్బంది కలిగిస్తున్న వారిని అక్కడి నుంచి పంపించి వేశారు.

అక్రమంగా ఇసుక తరలిస్తున్న లారీ పట్టివేత

సుల్తానాబాద్, ఆగస్టు 15: అక్రమంగా ఇసుకను తరలిస్తున్న లారీని సుల్తానాబాద్ పోలీసులు గురువారం పట్టుకున్నారు. మండలంలోని నర్సయ్యపల్లిలో ఈ ఇసుక లారీని పట్టుకున్నామని, ఇది ఎక్కడ నుంచి తరలిస్తున్నారనే విషయమై విచారణ జరుపుతున్నామని సీఐ సుబ్బారెడ్డి తెలిపారు. లారీని పోలీస్ స్టేషన్‌కు తరలించి డ్రైవర్‌ను అదుపులోకి తీసుకున్నామని తెలిపారు.



మెట్‌పల్లిలో జెండాను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్


జగిత్యాలలో జెండా ఆవిష్కరిస్తున్న బీజేపీ జిల్లా అధ్యక్షుడు


మెట్‌పల్లి మండలం వెల్లుల్లలో..


గొల్లపల్లి రెవెన్యూ కార్యాలయంలో...


కథలాపూర్ మండలం భూషణరావుపేటలో


ఇబ్రహీంపట్నం తహసీల్దార్ కార్యాలయంలో..


బీర్‌పూర్‌లో జెండా వందనం చేస్తున్న తహసీల్దార్ శ్రీనివాస్

సంబురంగా స్వాతంత్ర్య వేడుకలు

- ఊరూరా జాతీయ జెండా ఆవిష్కరణలు
- ఆకట్టుకున్న విద్యార్థుల ప్రదర్శనలు
- పాల్గొన్న ప్రజాప్రతినిధులు

మెట్‌పల్లి, అగస్టు 15(ఇబ్రహీంపట్నం): మెట్‌పల్లిలో వాడవాడన 78వ స్వాతంత్ర వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. మెట్‌పల్లి పట్టణంలోని పలు ప్రాంతాల్లో ప్రజాప్రతినిధులు, యువజన సంఘాల నాయకులతో పాటు పలువురు జాతీయ జెండాలను ఆవిష్కరించారు. మెట్‌పల్లిలోని ప్రభుత్వ ఆసుపత్రిలో ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్, జువ్వాడి భవనంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు జెట్టి లింగం, ఆర్డీవో శేఖర్, మెట్‌పల్లి జడ్జి కంచె ప్రసాద్, పోలీస్ డివిజన్ కార్యాలయంలో డీఎస్పీ ఉమామహేశ్వర్‌రావు, మున్సిపల్ చైర్ పర్సన్ రాణవేని సుజాత, సీఐ నిరంజన్‌రెడ్డి జెండావిష్కరించారు. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు తిప్పిరెడ్డి అంజిరెడ్డి, బీజేపీ పట్టణ పట్టణ అధ్యక్షులు రమేష్, స్వర్ణకార సం ఘం భవనంలో అధ్యక్షుడు నాంపల్లి సింహాద్రి, మదర్సాలో అధ్యక్షులు అబ్దుల్ జావిద్, పద్మశాలి సేవా సంఘం భవనంలో అధ్యక్షులు ద్యావనపల్లి రాజారాం, లయన్స్ క్లబ్‌లో గడ్డం శంకర్‌రెడ్డి, బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్య దర్శి పుప్పాల లింబాద్రి జెండాలను ఆవిష్కరించారు. వేడుకల్లో రాజకీయ పార్టీల నాయకులు, యువజన సంఘాల నాయకులు పాల్గొన్నారు.

రాయికల్: రాయికల్ పట్టణంతో పాటు మండలంలోని అన్ని గ్రామాల్లో గురువారం స్వాతంత్ర్య వేడుకలను ఘనంగా నిర్వహించారు. తహసీల్దార్ ఖయ్యూం, ఎంపీడీవో చిరంజీవి, మున్సిపల్ చైర్మన్ మోర హన్మాండ్లు, ఎస్సై అనిల్‌తో పాటు వివిధ కార్యాలయాల్లో ఆయా శాఖల అధికారులు జెండాలను ఆవిష్కరించారు. అలాగే పట్టణంలోని ప్రగతి ఉన్నత పాఠశాల ఆధ్వర్యంలో వేడుకలను ఘనంగా నిర్వహించారు. రాయికల్ పట్టణంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు వల్లంపెల్లి గ్రామానికి చెందిన వైద్యుడు మాడిశెట్టి ప్రభాకర్ ప్లేట్లు, నోట్‌బుక్స్, పెన్నులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు కాపు శ్రీనివాస్, ఉపాధ్యా యులు జొంగోని రాజేశం, పి.రాజశేఖర్, చెరుకు మహేశ్వర శర్మ పాల్గొన్నారు. మండలంలోని కైరి గూడెం ప్రాథమిక పాఠశాలకు కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు కుర్ర సుధాకర్ టీవీని ప్రధానోపాధ్యాయుడు సిలివేరి రమేష్‌కు అందజేశారు. తాజా మాజీ సర్పంచ్ చంద్రకళమల్లేష్, మాజీ ఉప సర్పంచ్ నరేష్ పాల్గొన్నారు.

జగిత్యాలరూరల్: జగిత్యాల రూరల్ మండలకేంద్రంతో పాటుగా, ఆయా గ్రామాల్లో బుధవారం ఘనంగా స్వాతంత్ర్య వేడుకలను నిర్వహించారు. ఎంపీడీవో విజయలక్ష్మీ, రూరల్ ఎంపీడీవో రమాదేవి, ఎంఈవో గాయత్రి, రూరల్ తహసీల్దార్ రాంమోహన్, అర్బన్ తహసీల్దార్ కార్యాలయంలో వరందన్, రూరల్ సీఐ కృష్ణారెడ్డి, రూరల్‌స్టేషన్‌లో ఎస్.ఐ సధాకర్, కల్లెడ ప్యాక్స్ కార్యాలయంలో సందీప్‌రావు, జగిత్యాల ప్యాక్స్‌కార్యాలయంలో మహిపల్‌రెడ్డి, ఐకేపీకార్యాలయంలో ఏపీఎం ఓదెల గంగాధర్‌లు, డీటీవో కార్యాలయంలో శ్రీనివాస్ జాతీయ జెండాను ఎగురవేశారు.

మెట్‌పల్లి రూరల్ : మండలంలోని ఆయా గ్రామాల్లో స్వాతంత్ర్య వేడుకలు ఘనంగా జరిగాయి. గురువారం మండలంలోని వెల్లుల్ల గ్రామాల్లోని కేటీఆర్ నగర్‌లో మాజీ ఎంపీపీ మారు సాయిరెడ్డి, గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో ప్రత్యేకాధికారులు, కార్యదర్శులు, ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలు, ప్రభుత్వ కార్యాలయాల్లో అధికారులు, ప్రజాప్రతినిధులు, యువజన సంఘాల నాయకులతో పాటు పలువురు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. జగ్గసాగర్‌లోని ప్రభుత్వ విద్యార్థులకు గ్రామస్థుతుడు బెజ్జారపు వినోద్ నోటు బుక్కులు అందజేశారు. గ్రామాన్ని అన్నిరంగాల్లో అభివృద్ధికి కృషి చేస్తున్న కార్యదర్శి ప్రశాంత్‌ను గ్రామస్థులు సన్మానించారు. గ్రామ పంచాయతీ కార్యదర్శి నారాయణను గ్రామస్థులు అభినందించారు. ప్రజాప్రతినిధులు, నాయకులు, అధికారులు, యువజన సంఘాల నాయకులు, యువకులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

ఇబ్రహీంపట్నం: మండలంలోని అన్ని గ్రామాల్లో స్వాతంత్ర్య వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ ప్రసాద్ జెండాను ఆవిష్కరించారు. ఎంపీడీవో రాజేందర్‌రెడ్డి, ఎస్ఐ అనిల్, ఐకేపీ కార్యాలయంలో ఏపీఎం శంకర్ జాతీయ జెండాలను ఎగురవేసి స్వాతంత్ర్య వేడుకలను ఘనంగా నిర్వహించారు. ప్రత్యేకాధికారులు, పంచాయతీ కార్యదర్శులు, ప్రభుత్వ పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు, యువజన సంఘాల నాయకులు, పార్టీల నాయకులు జాతీయ పతాకలను ఆవిష్కరించారు పాల్గొన్నారు.

కథలాపూర్ : మండలంలోని పలు గ్రామాల్లో గురువారం స్వాతంత్ర్య వేడుకలు ఘనంగా జరిగాయి. వాడవాడలా మువ్వన్నెల జెండా రెపరెపలాడింది. సింగిల్‌విండో కార్యాలయాలు, పోలీస్‌స్టేషన్, విద్యుత్, సెర్ప్, తహసీల్దార్, గ్రామపంచాయతీ కార్యాలయాల ముందు జాతీయ పతాకాలను ఎగురవేశారు. విద్యార్థులకు బహుమతులు పంపిణీ చేశారు. విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. తాండ్య్రాలలో ప్రముఖ పిల్లల వైద్యులు దిలీప్‌రావు స్థానిక పాఠశాలలో రు. 30 వేల విరాళంతో ఫిల్టర్ వాటర్‌ను ఏర్పాటు చేసి ప్రారంభించారు. కథలాపూర్‌లో యువజన సంఘం, బాల సంఘం సభ్యులు ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. డీఆర్‌డీవో, అడిషనల్ ప్రాజెక్ట్ డైరెక్టర్ మదన్ మోహన్, ఎంపీడీవో శంకర్, ఎస్సై నవీన్, ఏఈ జమీల్‌పాషా, ఏపీఎం నరహరి, ఏపీవో రాజేందర్, ప్రధానోపాధ్యాయులు, రాష్ట్ర మార్క్‌ఫెడ్ మాజీ చైర్మన్ లోక బాపురెడ్డి ఉన్నారు.

సారంగాపూర్ : స్వాతంత్ర్య వేడుకలు మండల కేంద్రంతో పాటు ఆయా గ్రామాలో ఘనంగా జరిగాయి. కార్యాలయాల్లో, గ్రామాపంచా యతీల్లో అధికారులు జెండాలను ఎగురవేశారు. తహసీల్దార్ రమేష్, ఎంపీడీవో లచ్చాలు, పశు వైద్యాధికారి, సునిల్, ఎస్సై దత్తాద్రి, ఏపీఎం రాజయ్య, ఏఈ సతీష్, ప్రధానోపాధ్యాయులు కిషోర్, ప్రిన్సిపాల్ రమేష్, నాయకులు రాజేందర్‌రెడ్డి, రాంచందర్‌రెడ్డి, సత్యంరావు పాల్గొన్నారు.

మల్యాల: స్వాతంత్ర్య వేడుకలు మండలంలో ఘనంగా జరిగాయి. అన్నీ ప్రభుత్వ, ప్రైవేట్, సంస్థలు, పాఠశాలలు, పంచాయతీ కార్యాలయాలు, వర్తక, వ్యాపార, కుల, సింగిల్ విండో సంఘాలు, వ్యవసాయ మార్కెట్, బీఆర్ఎస్, కాంగ్రెస్, బీజేపీ కార్యాలయాలు తదితర చోట్ల జాతీయ జెండాలను ఎగురవేశారు. ఎంపీడీవో స్వాతి, తహసీల్దార్ మునీందర్, ఎంపీవో ప్రవీన్ ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు. మల్యాల సీఐ కార్యాలయంలో సీఐ నీలం రవి జెండా ఎగురవేయగా ఎస్సై నరేష్‌కుమార్ ఇతర పోలీసులు పాల్గొన్నారు. కొండగట్టు ఆంజనేయస్వామి దేవస్థానంలో ఈవో రామకృష్ణరావు జెండా ఎగురవేశారు.

గొల్లపల్లి : మండలంలో ఆయా గ్రామాల్లో ప్రభుత్వ, ప్రైవేట్ విద్యా సంస్థల్లో, ప్రభుత్వ కార్యాలయాల్లో, గ్రామాల్లోని అన్ని గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో, కుల, యువజన, కార్మిక, కర్షక, మహిళ సంఘాల కార్యాలయాల్లో, స్వాతంత్ర్య వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. మండల కేంద్రంలో తహసీల్దార్ మహ్మద్ జమీర్, ఎంపీడీవో రాంరెడ్డి, ఏవో బొట్ల కరుణ, ఎంఈవో జమునా దేవి, ఎస్సై చిర్ర సతీష్, ఏపీఎం త్రివేణి, ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఇన్‌చార్జి వైద్యాధికారి డా. లవకుమార్, ఏఎంసీ కార్యదర్శి ఫైజొద్దీన్, సింగిల్‌విండో చైర్మన్ డా. సుంకిశాని రాజసుమన్‌రావు, గందె వెంకటమాధవరావు, జూనియర్ కళాశాలలో ప్రిన్సిపల్ మల్లయ్య, ఈరవేణి రాజ్‌కుమార్, పంచాయతీ కార్యదర్శులు ఆయా శాఖల అధికారులు, జెండాలను ఆవిష్కరించారు.

మల్లాపూర్: మండల కేంద్రంతో పాటు ఆయా గ్రామాల్లో గురువారం స్వాతంత్ర్య వేడుకులు ఘనంగా నిర్వహించారు. మల్లాపూర్ ప్రభుత్వ కార్యాలయాల్లో సంబంధించిన శాఖ అధికారులు, జాతీయ జెండాను ఎగురవేసి వేడుకలు జరిపారు. ప్రభుత్వ ప్రైవేజు పాఠశాలు, యువజన సంఘాలు, పార్టీ కార్యాలయాలు, ఆయా గ్రామాల పంచాయతీ కార్యాలయాలు, అంగన్‌వాడీ కేంద్రాల్లో త్రివర్ణ పథకం ఎగురవేసి జాతీయ గీతాలాపన జరిపారు. వేడుకల్లో పలువురు అధికారులు, నాయకులు, యువకులు, మహిళలు, విద్యార్థులు పాల్గొన్నారు.

బీర్‌పూర్: మండలంలో తహసీల్దార్ శ్రీనివాస్ పురష్కరించుకొని జాతీయ జెండాను ఆవిష్కరించి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఎంపీడీవో లచ్చాలు, ఏవో అనూష, ఐకేపీ ఇన్‌చార్జి ఏపీఎం రమేష్, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ రమేష్ జాతీయ జెండాలను ఆవిష్కరించారు. మండలంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలలో సంఘాల చైర్మన్లు ముప్పాల రాంచందర్‌రావ్, నవీన్‌రావ్ జెండాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ శ్రీనివాస్, ఎంపీవో రామకృష్ణ రాజ్, మాజీ ఎంపీపీ మసర్తి రమేష్, మాజీ వైస్ ఎంపీపీ లక్ష్మన్ రావ్, మాజీ జెడ్పీటీసీ పాత పద్మ, మాజీ సర్పంచ్‌లు పాల్గొన్నారు.

కోరుట్ల రూరల్ : మండలంలోని అన్ని గ్రామ పంచాయితీలతో పాటు పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రలు కుల, యువజన సంఘాలలో స్వాతంత్ర వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఎంపీడీవో రామ కృష్ణ జెండాను ఆవిష్కరించారు. మాదాపూర్‌లో జడ్‌పీటీసీ సభ్యురాలు దారిశెట్టి లావణ్యా-రాజేష్ జెండాను గ్రామస్థులతో కలిసి ఎగరవేసారు.

బుగ్గారం : మండలంలో గురువారం స్వాతంత్ర్య వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, బీఆర్ఎస్, కాంగ్రెస్, బీజేపీ పార్టీల కార్యాలయాలలో మువ్వన్నెల జండాలు రెపరెపలాడాయి. ఎంపీడీవో శ్రీనివాస్, తహసీల్దార్ మజీద్, ఎఈవో అక్షయ్, కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద మండల అధ్యక్షుడు వేముల సుభాష్, ఎస్సై శ్రీధర్‌రెడ్డి జండాలను ఎగురవేశారు. డీప్యూటీ తహసీల్దార్ శ్రీకాంత్, మండల రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ బాపురెడ్డి, కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షుడు నగునూరి నర్సా గౌడ్ పాల్గొన్నారు.

ఎండపల్లి/వెల్గటూర్: ఎండపల్లి, వెల్గటూర్ మండల కేంద్రాలలో స్వాతంత్ర్య వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఎండపల్లి తహసీల్దార్ కార్యాలయంలో రవికాంత్ జెండా ఎగురవేశారు. వెల్గటూర్ మండలంలో తహసీల్దార్ కార్యాలయంలో శేఖర్, ఎంపీడీవో కార్యాలయంలో రవిందర్ రెడ్డి, ఠాణాలో ఎస్సై ఉమా సాగర్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.

కొడిమ్యాల : మండలంలోని వివిద గ్రామాల్లో ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలో గురువారం ప్రజలు స్వాతంత్ర వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. మండల పరిషత్ కార్యాలయంలో మండల ప్రత్యేక అధికారి చరణ్‌దాస్, తహసీల్దార్ రాజమణి, ఎస్సై సందీప్, ఏవో జ్యోతి, మండలంలోని నాచుపల్లి జేఎన్‌టీయూ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ బి. ప్రభాకర్, రేంజర్ మొయినుద్దీన్, కొడిమ్యాల, పూడూర్, తిర్మాలాపూర్ సింగిల్ విండో కార్యాలయాల్లో చైర్మనులు రాజనర్సింగరావు, రవీందర్‌రెడ్డి, రాజేందర్, పతాక ఆవిష్కరణ చేశారు. వేడుకలలో ఎంపీడీవో స్వరూప, మెడికల్ ఆఫీసర్ పరమేశ్వరీ, ఏఈఈ చంద్రశేఖర్, మాజీ ఎంపీటీసీలు, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నారాయణగౌడ్, బీజేపీ అధ్యక్షుడు రవీందర్‌రెడ్డి చేశారు.

భీమారం : మండల కేంద్రంతో పాటు మండలంలోని అన్ని గ్రామాల్లో గురువారం స్వాతంత్ర్య వేడుకలను ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల విద్యార్థులు ప్రభాత భేరీ నిర్వహించారు. గ్రామాల్లోని ప్రధాన కూడళ్లలో కుల సంఘాల నాయకులు, జాతీయ జెండాలను ఆవిష్కరించారు.

పెగడపల్లి: మండలంలో గురువారం స్వాతంత్ర్య వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాలు, పాఠశాలలు, బీఆర్ఎస్, కాంగ్రెస్, బీజేపీ పార్టీల కార్యాలయాలు, యువజన సంఘాల కార్యాలయాలలో మువ్వన్నెల జండాలు రెపరెపలాడాయి. ఎంపీడీవో ఎ.శ్రీనివాస్‌రెడ్డి , తహసీల్దార్ శ్రీనివాస్, ఎస్.ఐ రవి కిరణ్, వైద్యాధికారి నరేష్, సింగిల్‌విండోల చైర్మన్లు మంత్రి వేణుగోపాల్, కర్ర భాస్కర్ రెడ్డి, లైబ్రేరియన్ మోహన్ రెడ్డి, పశువైద్యాధికారి కోటేశ్వర్ రావు, ప్రిన్సిపాల్‌లు రవి, సునీత, ఏపీఎం సమత, కాంగ్రెస్ అధ్యక్షుడు రామగౌడ్, బీజేపీ అధ్యక్షుడు గంగుల కొమురెల్లిలు వారి వారి కార్యాలయాలలో మువ్వన్నెల జండాలను ఎగురవేశారు. కార్యక్రమాలలో ఎంపీవో మహేందర్, డీటీ రాజశేఖర్, వివిధ శాఖల అధికారులు, ఉద్యోగులు, మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు, పార్టీల నాయకులు పాల్గొన్నారు.



రాయికల్ మున్సిపల్ కార్యాలయంలో జెండావిష్కరణ చేస్తున్న చైర్మన్..ప్రగతి ఉన్నత పాఠశాలలో సమరయోధుల వేషధారణలో విద్యార్థులు





మల్లాపూర్ రెవెన్యూ కార్యాలయంలో..జగిత్యాలలో మెమోంటోలు ప్రదానం చేస్తున్న బల్దియా చైర్‌పర్సన్..ఉత్తమ సేవాపతకాన్ని అందుకుంటున్న జగిత్యాల పట్టణ హెడ్‌కానిస్టేబుల్ ..ధర్మపురిలో విద్యార్థుల ప్రదర్శనలు


కోరుట్లలో విద్యార్థులతో ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్





కొడిమ్యాలలో.. బుగ్గారం తహసీల్దార్ కార్యాయలంలో..జగిత్యాలలో ఆకట్టుకున్న విద్యార్థుల డ్యాన్స్.. పెగడపల్లిలో జండా ఎగురవేస్తున్న ఎంపీడీవో శ్రీనివాస్ రెడ్డి..

క్రషర్ బండ కింద పడి బీహార్ కూలీ మృతి

ఎండపల్లి, ఆగస్టు 15: మండలంలోని మారేడుపల్లి గ్రామంలో స్టోన్ క్రషర్‌లో పడి బీహార్ కూలీ మృతి చెందాడు. ప్రత్యక్ష సాక్షులు తెలిపిన వివరాల ప్రకారం... బుధవారం మధ్యాహ్నాం గుట్టపై పని చేస్తుండగా బండ ప్రొక్లెయిన్‌పై పడడంతో ప్రొక్లెయిన్ క్వారీలో పడిపోయింది. ప్రొక్లెయిన్‌పై బండలు పడడంతో డ్రైవర్ ఆచూకీ దొరక లేదు. గురువారం ఉదయం క్వారీలో ఉన్న నీటిని జెనరేటర్‌ల సహాయంతో బయటికి తొలగించగా బండ కింద డ్రైవర్ కాలు కనబడింది. వెంటనే బండలను తొలిగించగా బండ కింద నుజ్జు నుజ్జు అయి ఉన్న మృత దేహాన్ని గుర్తించారు. మృతుడు బీహార్‌కి చెందినవాడని యజమాని తెలిపాడు. మృతుడి బంధువులు ఇంకా రాలేదని వచ్చాక వారి ఫిర్యాధు మేరకు కేసు నమోదు చేస్తామని ఎస్ఐ స్వామి తెలిపాడు.

రిటైర్డ్ ఆర్మీ, రైతులకు సన్మానం

కోరుట్ల రూరల్, ఆగస్టు 15 : బీజేపీ రాష్ట్ర కిసాన్ మోర్చా ఇచ్చిన పిలుపు మేరకు జిల్లా అధ్యక్షుడు కొడిపల్లి గోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో రిటైడ్ ఆర్మీ జవాన్‌లకు, రైతులను సన్మానించి జాతీయ జెండాను ఆవిష్కరించారు. గురువారం మండలంలోని ఎఖీన్‌పూర్ గ్రామంలోని వ్యవసాయ క్షేత్రంలో రైతులు, రిటైర్డ్ ఆర్మీ జవానులతో కలిసి జాతీయ జెండిను ఆవిష్కరించారు. రిటైర్డ్ ఆర్మీ జవాన్ శేఖర్, రైతు నాయకులు నారాయణ రెడ్డి, రాజేందర్ రెడ్డి, పల్లె రాజు, మలేశం యాదవ్, శంకర్, తిరుమల్‌రెడ్డి, సాయి పాల్గొన్నారు.

నూతన కార్యవర్గానికి అండగా ఉంటాం

ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్, ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి

జగిత్యాల అర్బన్, ఆగస్టు 15: ఇటీవల జరిగిన పద్మశాలి కుల సంఘ ఎన్నికల్లో గెలిచిన నూతన కమిటీ సభ్యులకు, కుల బాంధవులకు ఎల్లవేళలా అండగా ఉంటామని జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్‌కుమార్, ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి లుహామీ ఇచ్చారు. నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారానికి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. అనంతరం నూతన పాలకవర్గ సభ్యులు అతిథుల సమక్షంలో ప్రమాణ స్వీకారం చేశారు. అనంతరం అతిథులు మార్కండేయ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. సంఘ అభివృద్ధికి, సభ్యుల సంక్షేమానికి నూతన కమిటీ పాటు పడాలని సూచించారు. బల్దియా చైర్‌పర్సన్ అడువాల జ్యోతి, బీజేపీరాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు డాక్టర్ బోగ శ్రావణితో పాటు పద్మశాలి కులబాంధవులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్‌కుమార్

'కాంగ్రెస్ ప్రభుత్వంతోనే అభివృద్ధి సాధ్యం'


దేవాలయంలో పనులను పరిశీలిస్తున్న కాంగ్రెస్ నాయకులు

కోరుట్ల, ఆగస్టు 15 : కాంగ్రెస్ ప్రభుత్వంతోనే అభివృద్ధి సాధ్యమని కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ జువ్వాడి నర్సింగ రావు అన్నారు. గురువారం పట్టణంలోని వెంకటేశ్వర దేవాలయంలో ఎన్‌డిఏఫ్ రూ. 8 లక్షల నిధులతో నిర్మాణం చేస్తున్న అభివృద్ధి పనులను కాంగ్రెస్ నాయకులతో కలిసి నర్సింగ రావు పరిశీలించారు. కాంగ్రెస్ సీనియర్ నాయకుడు కృష్ణారా వు, కోరుట్ల మున్సిపల్ చైర్‌పర్సన్ అన్నం లావణ్య - అనిల్, మాజీ చైర్మెన్ శీలం వేణుగోపాల్ పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

ధర్మపురి: ధర్మపురి పట్టణంలోని కోర్టు ఆవరణలో జూనియర్ సివిల్ జడ్జి శ్యాంప్రసాద్ స్వాతంత్ర్య దినోత్సవం పురస్కరించుకుని పలువురు న్యాయవాదులతో కలిసి అయన మొక్కలు నాటి నీరు పోశారు.

కోరుట్ల : డయాలసిస్ కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ అన్నారు. గురువారం పట్టణంలోని డయాల్‌సీస్‌లో అదనంగా మంజూరైన బెడ్‌లను వైద్య సిబ్బందితో కలిసి ప్రారభించారు.

రాయికల్: మండలంలోని మైతాపూర్ గ్రామానికి చెందిన పి.విజయ్ రెడ్డి-రాధల కూతురు నితీషరెడ్డి సౌదీ అరేబియాలోని రియాద్‌లో గల ఇంటర్నేషనల్ ఇండియన్ పబ్లిక్ స్కూల్‌లో 8వ తరగతి చదువుతుంది. గురువారం రియాద్‌లోని ఇండియన్ ఎంబసీ ఆధ్వర్యంలో స్వాతంత్ర్య వేడుకల్లో తన బృందంతో భారతీయ శాస్త్రీయ నృత్యాన్ని ప్రదర్శించి అందరినీ అబ్బురపరిచింది.

గొల్లపల్లి: తెలంగాణ మలి ఉద్యమ తొలి అమరుడు దాసోజు శ్రీకాంతా చారి జయంతి వేడుకలను గొల్లపల్లి మండల కేంద్రంలో గురువారం ఘనంగా నిర్వహించారు.